**మంచిమాట**

బాధ కలిగినా, సంతోషం కలిగినా మనల్ని మనం కౌగిలించుకోలేం, మన భుజాలమీదపడి మనం ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా 'మన' అనేవారు ఉండాలి. అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకూడదు.

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 173 | సోమవారం, 09, ఫిబ్రవరి 2026, | పేజీలు - 06 | వెల : 3/-


## బాబాయ్ నిజం ఒప్పుకున్నాడు..
# అబ్బాయ్ ఎప్పుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంలో టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీ జరిగిందని ఇప్పటికైనా వైవీ సుబ్బారెడ్డి అంగీకరించడం సంతోషకరమని, అయితే ఆయన చెబుతున్న కుంటి సాకులు విడ్డూ రంగా ఉన్నాయని ఆయన ఇవాళ ఢిల్లీలో విమర్శించారు.నిజాలు ఒప్పుకున్న బాబాయ్.. జగన్ సమాధానం చెప్పాలిఢిల్లీలో మీడియాలో మాట్లాడిన ఎంపీ అప్పలనాయుడు, వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. 'బాబాయ్ నిజాలు ఒప్పుకున్నారు, మరి అబ్బాయ్ (జగన్) ఇప్పుడేమంటారు తప్పు జరిగిన మాట వాస్తవం కాబట్టి జగన్ వెంటనే ప్రజలకు క్షమా పణ చెప్పాలి' అని అప్పల నాయుడు డిమాండ్ చేశారు. సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి శాంపిళ్లు పంపినట్లు అంగీకరించిన సుబ్బారెడ్డి, దాని రిపోర్టు గురించి తనకు తెలియదనడం పచ్చి అబద్ధమని మండిపడ్డారు.

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి

**జయశంకర్-భూపాలపల్లి, ఫిబ్రవరి 08:** జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయట్నద్దంటూ హితవు పలికారు.టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్రభూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ లక్ష్యం: ఎంపీ కడియం కావ్యకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. అలాగే భూపాలపల్లికి రైల్వే లైన్ కావాల్సి ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.కొత్త భూభారతి చట్టంలో భూ సమస్యలు ఉండవు: మంత్రి పొంగులేటిసన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన పేదవారికి 100 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతంలో చాలా చోట్ల భూములకు సరైన పత్రాలు లేవని తెలిపారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం ఎటువంటి భూ సమస్య లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో 68 శాతానికి పైగా గెలిచారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.



# భారత్ - మలేషియా నవశకం
## కీలక రంగాలపై ఇరు ప్రధానుల ఒప్పందాలు



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియాలో రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మలేషియా ప్రధాని ఇబ్రహీంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. భారత్-మలేషియా మధ్య సంబంధాలు ప్రత్యేకమైనవని వ్యాఖ్యానించారు. టూరిజంలో పరస్పర సహకారం..డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయని వివరించారు. టూరిజంలో పరస్పర సహకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల్లో పరస్పర సహకారంపై ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో ఒప్పందాలు జరిగాయని వివరించారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండో-పసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు.ఉగ్రవాదంపై రాజీ పడే ప్రసక్తే లేదు..ఈ వేదికగా ఉగ్రవాదం మీద పోరుపై భారత్ వైఖరిని మరోసారి ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం మీద పోరుపై భారతదేశ సందేశం స్పష్టంగా ఉందని తెలిపారు. ద్వంద్వ ప్రమాణాలు లేవని.. రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. శాంతి కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడం, నిఘా భాగస్వామ్యం, సముద్ర భద్రతలో భారత్ - మలేషియా మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా
# సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

**మెదక్ జిల్లా:** అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా అని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. సదాశివపేటలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అనిపిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ సర్కార్ చేసిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి.. భర్తకు డబుల్ టికెట్ ఇచ్చాడని అన్నారు. ఏం మంచి పని చేశామని ఓట్లు వేయమని అడుగుతారని ప్రశ్నించారు. రేవంత్ నోటి వెంట బూతులు తప్ప మంచిమాటలు రావడం లేదని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదు.. ఒక్కొక్కరికీ రూ.52వేలు బాకీ పడ్డారని అన్నారు. అవ్వాతాతలు మీకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు రూ.52 వేలు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు.సదాశివపేట, సంగారెడ్డిలో మంచి ఆస్పత్రులు కట్టామని హరీశ్‌రావు తెలిపారు. బిడ్డ పుడితే రూ.13 వేలు ఇచ్చి అంబులెన్స్‌లో జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించామని పేర్కొన్నారు. సదాశివపేటలో మంచినీటి కష్టాలు తీర్చింది కేసీఆర్ అని తెలిపారు. కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లి రూ.లక్ష ఇచ్చామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తులం బంగారం ఇస్తానని చెప్పిండని.. ఇంతవరకూ ఇచ్చిండా అని ప్రశ్నించారు. ఏ ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని నిలదీశారు.డబ్బులు ఇచ్చి కాంగ్రెసోళ్లు ఒట్లు పెట్టించుకుంటారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెసోళ్లు రూ.5వేలు ఇచ్చిండ్రు.. ఓటు మాత్రం కారుకు వేస్తానని ఓ వృద్ధురాలు చెప్పిందని పేర్కొన్నారు. 50 పడకల ఆస్పత్రి కట్టామని.. కొత్త బస్టాండ్ కూడా కట్టించామని చెప్పారు. సదాశివపేటలో రూ.250 కోట్ల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గోసపడదామా అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం బంద్ అయ్యిందని చెప్పారు. కేసీఆర్ కిట్ బంద్.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయ్యిందని అన్నారు. కేసీఆర్ పథకాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి బంద్ పెడుతున్నాడని తెలిపారు. అన్ని పథకాలు బంద్ పెట్టి గోసపెడుతున్న రేవంత్‌కు ఓట్లేద్దామా అని ప్రశ్నించారు.కాంగ్రెసోళ్లు బట్టేబాజ్ మాట్లాడుతుండ్రు అని మండిపడ్డారు.



బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక స్పెషల్ ప్యాకేజీ తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సదాశివపేట సమస్యలన్నీ బాగు చేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ల స్మశానవాటికలకు రూ.5 ఎకరాల చొప్పున ఇచ్చామని పేర్కొన్నారు. పట్టణాల్లో చెత్త ఎత్తని ముఖ్యమంత్రి, చెత్త మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. లాగుల తొండలు వదులుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంట.. గుడ్లు పీకి గోటీలాడుతా అని అంటున్నారని తెలిపారు. ఇలాంటి భాషనా ఓ ముఖ్యమంత్రి మాట్లాడేదని మండిపడ్డారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలను మోసం చేసిండని హరీశ్‌రావు మాట్లాడారు. ఏ ఒక్కరినీ వదలకుండా అన్ని వర్గాలనూ మోసం చేసిండని మండిపడ్డారు. డిక్లరేషన్లు మరిచిపోయిండు అని.. బూతుల డిక్లరేషన్లు చేసిండని తెలిపారు. ఈ బూతుల ముఖ్యమంత్రి ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని సూచించారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతో తెలియజెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించుకోండని.. మీ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత నాది అని స్పష్టంచేశారు.

## నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల రిజిస్ట్రేషన్లు ప్రారంభం




**హైదరాబాద్ :** వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్‌సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు.నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ లో ప్రారంభించింది. దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదే రోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 10-12 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

# అది అభయహస్తం కాదు
# భస్మాసుర హస్తం



**వికారాబాద్ జిల్లా :** ఉద్యోగాల పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందిరా చౌక్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు.వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. రేవంత్ పాలనలో యూరియా కష్టాలు తప్పడం లేదని అన్నారు. చెప్పులు క్యూలైన్లలో పెట్టి ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని మండిపడ్డారు. రైతుబంధు అడిగితే.. లాగులో తొండలు విడుస్తానని అంటున్నాడని విమర్శించారు.రెండున్నరేళ్లుగా సంక్షేమాభివృద్ధి లేక ప్రజలు గోసపడుతున్నారని తెలిపారు. బతుకమ్మ చీర లేదు.. కేసీఆర్ కిట్ లేదని విమర్శించారు. ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ మాట చెప్పిండని మండిపడ్డారు. ఫిబ్రవరి 8వ తేదీకి కూడా రైతుబంధు పడలేదని తెలిపారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇస్తామని మోసం చేశాడని అన్నారు. అత్తకు, కోడలికి ఇద్దరికీ రూ.2500 ఇచ్చిండా అని ప్రశ్నించారు. తులం బంగారం, రూ.4వేల పింఛన్, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, స్కూటీలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిండని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయిండని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి అభయహస్తం చూపారని.. అది అభయహస్తం కాదని.. భస్మాసుర హస్తమని అన్నారు. హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడమని స్పష్టం చేశారు. 420 హామీలు అమలయ్యే దాకా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో అబద్ధాలాడి అయినా గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. మొదటిసారి మోసం చేస్తే తప్పు ఎదుటి వారిదవుతుంది.. రెండోసారి మోసపోతే తప్పు మనది అవుతుందని అన్నారు.

# మార్చి 31 కల్లా
# నక్సలిజానికి చెల్లుచీటీ



**రాయ్‌పూర్:** వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు.నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారంనాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు.రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జీవితం సూటిగా సాగదు- ఫ్లెక్సిబుల్‌గా ఉండి పట్టుదలతో ముందుకు వెళ్లండి'
### - జెన్‌జీకి రాహుల్ గాంధీ సందేశం



**న్యూ ఢిల్లీ :** నేటి యువత జీవితంపై అతిగా ఒత్తిడి పడాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. జీవితం ఎప్పుడూ ఒకే దారిలో సూటిగా సాగదని అభిప్రాయపడ్డారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలు మార్చుకుంటూ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని జెన్‌జీకి సందేశం ఇచ్చారు. ఆదివారం దిల్లీలో యూఏఈకి చెందిన ఎన్ఆర్ఐ జెన్‌జీ విద్యార్థులతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. యువత అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా, ఎలాంటి ఫిల్టర్లూ లేకుండా సమా ధానాలు ఇచ్చారు.ఆ సంభాషణకు సంబంధించిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్‌లో పంచు కున్నారు. విద్యార్థులతో చర్చలో నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిడులు, భవిష్యత్‌పై అనిశ్చితి, కెరీర్ ఎంపికలపై సందేహాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కెరీర్‌తో పాటు ప్యాషన్‌ను ఎలా స్వేచ్ఛగా ఆలోచించడానికి, మాట్లాడడానికి ధైర్యం ఎలా పెంపొందించుకోవాలి ఇతరుల విమర్శలు, జడ్జ్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలి? వంటి ప్రశ్నలను విద్యార్థులు ముందుంచారు.వారిలో చాలామంది తమకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉందని, ఇతరులు ఎలా చూస్తారోనన్న భయం వెంటాడుతోందని తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ, సమాజం మనపై లేబుల్స్ వేయడానికి ప్రయత్నిస్తుందని, కానీ మన అసలైన వ్యక్తిత్వాన్ని మనమే నిర్ణయించుకోవాలని సూచించారు. "ప్రపంచం మీకు మీరు ఎవరో చెబుతుంటుంది. కానీ మీకు మీరు నిజాయితీగా ఉండటం ముఖ్యమైంది" అన్నారు.

### దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల
# అస్వస్థతపై సీఎం సీరియస్



**అమరావతి, ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో (హాస్టల్) విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులతో (ఆదివారం) అమరావతిలో సమీక్ష నిర్వహించిన ఆయన, రేపటిలోగా (ఫిబ్రవరి 9) సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.సీఎం సమీక్ష ఆదేశాలుఅమరావతిలోని సచివాలయంలో అధికారులతో ఈ ఘటనపై సమీక్షించిన సీఎం చంద్రబాబు, విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. 'హాస్టళ్లలో విద్యార్థులకు ఏమైనా జరిగితే ముందుగా సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, తర్వాతే మిగతా విషయాలు చర్చిస్తాను' అని ఆయన హెచ్చరించారు. రేపటిలోగా ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, హైజీన్, వంట సిబ్బంది పర్యవేక్షణపై వివరణాత్మక విశ్లేషణ కావాలన్నారు. నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు (సస్పెన్షన్, డిపార్ట్‌మెంటల్ ఇన్వెస్టిగేషన్) తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# 11న 'స్థానిక' సెలవు : ఎస్ఈసీ




**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 8 :(డిడి9వార్త):–** మున్సిపల్ ఎన్నికలు జరిగే ఈ నెల 11న స్థానిక సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్‌విద్యాసంస్థలకు ఈ సెలవు వర్తిస్తుంది.ప్రైవేట్ పరిశ్రమలకు కూడా ఆ రోజున సెలవు ఇవ్వాలని ఎస్ఈసీసూచించింది. ఓటర్లు ఎలాంటి ఆటంకం లేకుండా తమ ఓటు హక్కు వినియో గించుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక రూ భాగస్వామ్యం కావాలని, పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ సెలవును ప్రకటిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

# గోధుమ పంట పై రైతులకు అవగాహన







**బజార్ హత్నూర్ ఫిబ్రవరి 08 (డిడి9వార్త న్యూస్):–**బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన నాగ భూషణ్ అనే రైతు పొలంలో గ్రీన్ గోల్డ్ సీడ్స్ కంపెనీ ఆదిలాబాద్ జిల్లా ఏరియా మేనేజర్ చిలుకూరి లక్ష్మణ్ అధ్వర్యంలో ( గోల్డ్–23) అనే గోధుమ రకము పై రైతులకు ఆదివారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ గోధుమ రకము దోమ పోటు నుంచి, చీడ పిడలను తట్టుకొనే శక్తి ఉంటు మంచి దిగుబడితో పాటు మార్కెట్లో డిమాండ్ ఉంటుందని,రైతుకు లాభం చేకూరుతుందనిఅన్నారు.ఈ గోధుమ (గోల్డ్ 23 )రకం పంట క్షేత్రాన్ని సుమారు వంద మంది రైతులు వీక్షించారు. కొంత మంది రైతులు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వచ్చే రోజుల్లో ఈ గోధుమ గోల్డ్ 23 రకాన్నితాము కూడా తప్పకుండ వారి పంట క్షేత్రశీ లలో వేస్తామన్నారు.ఈ కార్యక్రమంలోగ్రీన్ గోల్డ్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ చిలుకూరి లక్ష్మణ్, పాక్స్ డైరెక్టర్ చట్ల వినీల్ కుమార్, పాక్స్ మాజీ అధ్యక్షులు తురాటి భోజన్న, రైతులు నాగ భూషణ్,కొంగర్లరాజన్న, రియాజ్ ఖాన్, కర్వల గంగ య్య,తాంద్ర పోతన్న, వొర్ని వెంకటరమణ,పడిపెల్లి మహేష్ తదితరులుపాల్గొన్నారు.

# చేపలు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి



**పోతంగల్, ఫిబ్రవరి (డీడీ9 వార్త):**పోతంగల్ మండలం కోడిచెర్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ (35) చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన శ్రీనివాస్ సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆయన కనిపించడంలేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై సునీల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో ఆదివారం పోతంగల్ గ్రామ చెరువులో శ్రీనివాస్ శవమై తేలినట్లు సమాచారం అందింది. ఈ వార్తతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిం చారు. ప్రాథమికంగా చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో జారి మునిగి మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు.శవానికి పంచనామ నిర్వహించి, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసా గుతోంది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**పోతంగల్, ఫిబ్రవరి 08(డీడీ9వార్త):**పోతంగల్ మండలం సుంకిని గ్రామ పరిధిలో ఆదివారం మంజీరా నదిలో నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే ఖచ్చితమైన సమాచారంతో ఎస్సై సునీల్ నిఘా ఏర్పాటు చేశారు.

ఈ క్రమంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సునీల్ తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఆయన, సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నప్పుడే ఇసుక తరలించాలని సూచించా

# 48 గంటల్లోనే హత్య కేసు ఛేధించిన పోలీసులు

- నిందితుడి అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు సీసీ కెమెరాలే కీలక ఆధారం
- చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు : బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడి




**బాన్సువాడ, ఫిబ్రవరి 08(డిడి9 వార్త):** పిట్లం మండలంలో జరిగిన హత్య కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నేరస్థుడిని గుర్తించినట్లు వెల్లడించారు.కూలీ డబ్బుల విషయంలో తలెత్తిన గొడవలో రాజేష్ అనే వ్యక్తిని కర్రతో కొట్టి హత్య చేసినట్లు నిందితుడు శ్రీకృష్ణ (45), వృత్తి పెయింటర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడిగా గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కర్ర, మృతుడి మొబైల్ ఫోన్, నగదు మరియు రక్తపు మరకలతో ఉన్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసును వేగంగా ఛేదించిన బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ వెంకట్ రావు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అందుగుడాలో పూలజీ బాబా ధ్యానమందిర వార్షికోత్సవ







**బజార్ హత్నూర్,ఫిబ్రవరి 08(డిడి9 వార్త న్యూస్):–** బజార్ హత్నూర్ మండలంలోని అందుగూడ గ్రామ పంచాయతీ కేంద్రంలో గల శ్రీ సంత్ పూలజీ బాబా ధ్యాన మందిరం 18 వ వార్షికోత్సవమును ఆగ్రామస్తు లు పూలజీ బాబా ధ్యాన మందిరం కమిటీ సభ్యులు కల్సి ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆధ్యాన మందిరం వద్ద ఓంకారం ను పుష్పములలో చక్కగాఅలంకరణ చేశారు.శనివారం రాత్రి భజన కార్యక్రమంతో ఉత్సాహం ప్రారంభం చేశారు. ఈ రోజు ఉదయం భక్తి, భజన,అధ్యాత్మిక బోధనతో, ఓంకార నాదంతో మారు మోగింది. ఈ కార్యక్రమంకుబజార్ హత్నూర్ మండలంలోని బజార్ హత్నూర్, రాంనగర్, జాతర్ల, కొత్త గూడ, చింత కర్ర, చిన్న హత్నూర్, దేగామ తదితర గ్రామంలలోంచి పలువురు మహిళలు, పురుషులు తరలి వచ్చారు. భక్తులకు భోజన వసతి కల్పించారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ ప్రధాన పులాజీ బాబా ధ్యాన కేంద్రం నించి వచ్చిన సంస్థానం వారు ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ బాబా చూపిన మార్గం అందరు పాటించి ముక్తి పొందాలని తెలిపారు.

# ప్రజా పక్షాన సింహం పోరు 19వ వార్డులో గంగామణికి ఘనస్వాగతం





**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో 19వ వార్డు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిని జుంభరతి గంగామణి తన ప్రచారంతో ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు. ఆదివారం వార్డులో నిర్వహించిన పాదయాత్రలో మహిళలు, సామాన్య ప్రజలు ఆమెకు నీరాజనాలు పలికారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గంగామణి మాట్లాడుతూ.. గత పాలకులు అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. ముఖ్యంగా 19వ డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గెలిస్తే మహిళలకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెడతామని, వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత విముక్తి కలిగిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో ప్రజల మధ్య ఉండి పనిచేసిన అనుభవం తనకుందని, వార్డు అభివృద్ధి కేవలం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతోనే సాధ్యమని గంగామణి ధీమా వ్యక్తం చేశారు. 'సింహం' గుర్తుపై ఓటు వేసి, ఒక సామాన్య కార్యకర్తగా పనిచేసే తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్తున్న ఆమెకు మహిళలు హారతులు పట్టి మద్దతు తెలపడం వార్డులో చర్చనీయాంశంగా మారింది.

# బోధన్ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే షకీల్

- కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం : అయేషా ఫాతిమా విమర్శలు
- పట్టణంలోని 16, 31 వార్డుల్లో గులాబీ శ్రేణుల జోరుగా ప్రచారం





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, కేవలం బీఆర్ఎస్‌తోనే వార్డుల ప్రగతి సాధ్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని 16, 31 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే షకీల్, అయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అయేషా ఫాతిమా ముమ్మర ప్రచారం నిర్వహించారు. 16వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి హరిశంకర్ మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తులని విమర్శించారు. దళితబంధు వంటి ప్రతిష్టాత్మక పథకాలను దుర్వినియోగం చేసిన చరిత్ర వారిదని ఆరోపించారు. తిన్న ఇంటికే కన్నం పెట్టే రకం కాంగ్రెస్ నాయకులు.. వారిని నమ్మి మోసపోవద్దని ఓటర్లను హెచ్చరించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. 31వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీలత–మధు గెలుపును కాంక్షిస్తూ అయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అయేషా ఫాతిమా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని గాలికొదిలేశారని విమర్శించారు. కాలనీ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.

# బోధన్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

- పట్టణంలోని 18, 31, 32 వార్డుల్లో ముమ్మర ప్రచారం
- హస్తం అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని 18, 31, 32వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా వార్డుల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముందుగా 18వ వార్డులో అభ్యర్థి పాండురంగారావు తరపున ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం 31వ వార్డు అభ్యర్థి అఫ్రా అంజుమ్, 32వ వార్డు అభ్యర్థి ఉరుజ్ తరపున ఆయా వార్డుల్లో గడపగడపకూ తిరిగారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా అయన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వారే ప్రజాప్రతినిధులుగా ఉండాలి. ఇప్పుడు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులు విద్యావంతులు, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులు. గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయండని కోరారు. వార్డుల్లో డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పర్యటనతో బోధన్ పట్టణంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. వార్డు వీధులన్నీ కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ విభాగం నేతలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు సాయంత్రంతో ప్రచార హోరుకు బ్రేక్

- 48 గంటల పాటు నిశ్శబ్ద కాలం అమలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక



**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల సమరం తుది ఘట్టానికి చేరుకుంది. ప్రచార గడువు ముగియనుండటంతో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లోకి వస్తుం దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరపాలక సంస్థతో పాటు ఆర్మూర్, భీమ్‌గల్, బోధన్ మున్సిపాలిటీల్లో పోలింగ్ ముగిసే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పోలింగ్‌కు ముందు 48 గంటల సమయం అత్యంత కీలకమని, ఈ సమయంలో అభ్యర్థులుగానీ, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిశ్శబ్ద కాలంలో ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకూడదని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలతో పాటు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు అనుమానం వస్తే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపా తంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు.

# లక్ష్యం పదవి కాదు.. డివిజన్ అభివృద్ధి

**– హోరెత్తిన 27వ వార్డు ప్రచారం**





**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మా లక్ష్యం కేవలం పదవిని అలంకరించడం కాదు.. నిజామాబాద్ 27వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించడమే మా ధ్యేయమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిని అంబాటి వీణ శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం డివిజన్ వ్యాప్తంగా ఆమె చేపట్టిన ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుని సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా వీణ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని క్షేత్రస్థాయి సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాను. నాకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జైత్రయాత్రను తలపించేలా ముందుకు సాగారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు మంగళహారతులతో అభ్యర్థినికి ఘనస్వాగతం పలికారు. అభివృద్ధి సాధ్యం.. అంబాటి వీణతోనే ఖాయం అంటూ యువత చేసిన నినాదాలు వీధుల్లో మార్మోగాయి. ఈ స్పందన చూస్తుంటే 27వ వార్డులో ఫార్వర్డ్ బ్లాక్ విజయం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ పోలీస్ కవాతు

**– నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్**
**– భయం వీడండి.. ఓటు హక్కు వినియోగించుకోండి : సీపీ పి.సాయి చైతన్య**







**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధమైంది. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, భీంగల్ పట్టణాల్లో పోలీసులు భారీ ఎత్తున కవాతు నిర్వహించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. నగరంలోని ప్రధాన రహదారులు, జనసంచారం అధికంగా ఉండే కూడళ్లతో పాటు సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. బూట్ల చప్పుడు, సైరన్ల మోతతో వీధులన్నీ సందడిగా మారాయి. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అక్రమాలకు పాల్పడినా, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా సహించేది లేదని సీపీ హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా ఇబ్బంది తలెత్తితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు క్విక్ రెస్పాన్స్ టీమ్, ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసుల కవాతును చూసిన స్థానికులు.. ఎన్నికల వేళ తమకు రక్షణగా పోలీస్ యంత్రాంగం ఉందని భరోసా వ్యక్తం చేశారు.

# ముగిసిన మావోయిస్టు నేత పడకల్ స్వామి అంత్యక్రియలు




**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** పీడిత ప్రజల విముక్తి కోసం మూడున్నర దశాబ్దాల పాటు అడవిని నమ్ముకుని పోరాడిన విప్లవ కెరటం, మావోయిస్టు పార్టీ అగ్రనేత లోకోటి చందర్ అలియాస్ పడకల్ స్వామి అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామం ఇస్రోజీవాడిలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. హారాష్ట్రలోని గడ్చిరోలి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్ పీడిత ప్రజల పక్షాన నిలిచే ఒక గొంతుకను చిదిమేసిందని ప్రజాసంఘాల నేతలు మండిపడ్డారు. గడ్చిరోలిలో పోస్టుమార్టం అనంతరం చందర్ భౌతికకాయాన్ని ఆయన కుమారుడు రమేష్ ఆదివారం ఉదయం గ్రామానికి తీసుకువచ్చారు. దశాబ్దాల కాలం తర్వాత చందర్ పార్థివదేహ రూపంలో గ్రామానికి రావడంతో ఇస్రోజీవాడి కన్నీటి పర్యంతమైంది. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన పౌరహక్కుల సంఘం నేతలు, విప్లవ సానుభూతిపరులు ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. 1990లో పీపుల్స్ వార్ ఆకర్షితుడైన చందర్, అణచివేతకు గురవుతున్న ఆదివాసీల హక్కుల కోసం ఆయుధం పట్టారు. ఆయన అంకితభావాన్ని గుర్తించిన పార్టీ ఆయనను వెస్ట్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా నియమించింది. చందర్ సతీమణి సులోచన సైతం ఉద్యమంలోనే ఉంటూ ఎనిమిదేళ్ల క్రితం అమరులయ్యారు. వీరి వారసులు రమేష్, లావణ్య కూడా అడవి బాట పట్టినప్పటికీ.. కాలక్రమంలో రమేష్ లొంగిపోగా, లావణ్య ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఒకే కుటుంబం మొత్తం సామాజిక మార్పు కోసం తమ జీవితాలను ధారపోయడం గమనార్హం. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో నేతలు మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఓట్లేయించుకుని గద్దెనెక్కిన పాలకులు, తమ హక్కుల కోసం పోరాడే వారిని తుపాకీ గుళ్లతో సమాధానం చెబుతున్నారని ధ్వజమెత్తారు. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను నిర్మూలించాలనే ఆపరేషన్ కగార్ లక్ష్యం వెనుక కార్పొరేట్ శక్తులకు అడవులను కట్టబెట్టే కుట్ర ఉందని ఆరోపించారు. తక్షణమే ఈ బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని, రాజ్యహింసను ఆపాలని వారు డిమాండ్ చేశారు.

# తెలంగాణ రైతులకు లోటు లేకుండా ఎరువులు.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన



**బజార్హత్నూర్, ఫిబ్రవరి, 08(డిడి9వార్త న్యూస్):–**తెలంగాణ రైతులకు ఎటువంటి లోటు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఎరువుల సరఫరా చేపట్టిందని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా పార్లమెంట్‌లో కీలక ప్రకటన చేశారు. శుక్రవారం (ఫిబ్రవరి 6) లోక్‌సభలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం టోకెన్ విధానం ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమాచారం అందించిందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువుల పంపిణీలో ఇబ్బందులను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను రూపొందించిందన్నారు. ఈ యాప్ ద్వారా అన్నదాతలు ఎక్కడికి వెళ్లకుండా ఇంటి నుంచే ఎరువులను ముందుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు అందించే ఎరువులపై కేంద్రం 2024-25లో రూ.1.77 లక్షల కోట్ల సబ్సిడీ భరించినట్లు వెల్లడించారు. ఇక తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్న 28 మంది న్యాయమూర్తుల్లో ఏడుగురు అంటే 25 శాంత మంది మహిళా న్యాయమూర్తులు ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మరో ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న 14.25 శాతం మహిళా న్యాయమూర్తుల సగటుతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ అని అన్నారు. అత్యధికంగా హర్యానా, పంజాబ్ హైకోర్టులో 18 శాతం మంది మహిళా న్యాయమూర్తులు, బాంబే హైకోర్టులో 12 శాతం మంది, ఢిల్లీ, మద్రాస్ హైకోర్టుల్లో 10 మంది, కర్ణాటకలో 9 మంది, కోల్‌కతాలో 8 మంది, తెలంగాణ, అలహాబాద్, గుజరాత్ హైకోర్టుల్లో ఏడుగురు చొప్పున మహిళా న్యాయమూర్తులు ప్రస్తుతం సేవలందిస్తున్నరని వెల్లడించారు.

ఇక తెలంగాణలో 2014-24 మధ్య పదేళ్ల కాలంలో 4,76,428 క్యాన్సర్ కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ లోక్‌సభలో తెలిపారు. రాష్ట్రంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో 51 బోధనా సిబ్బంది పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయన్నారు. మొత్తం 183 బోధనా సిబ్బందికి గాను 132 మంది అంటే 72.13 శాతం మంది పనిచేస్తున్నారని చెప్పారు. మరో 27.86 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రతాప్‌రావ్ జాదవ్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

# భైంసా మున్సిపల్ ఎన్నికల్లో ఎం ఎల్ ఏ రామారావు తో కల్సి బీజేపీ గెలుపుకై ఎం.పీ. జి.నగేష్ ముమ్మర ప్రచారం





**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 08 (డిడి9వార్త న్యూస్):–**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసన సభ్యులు, రామారావు పటేల్తో కలసి భైంసా మున్సిపాలిటీ లోని వార్డ్ నెంబర్ 13 లో కాండ్లీ రాధా సాయి నాథ్ కి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, స్థానిక నాయకులు, జిల్లా నాయకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు



**పోతంగల్, పిబ్రవరి 08 (డీడీ9 వార్త):**నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని తెలంగాణ--మహారాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, బైక్‌పై త్రిబుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇచ్చినట్లయితే వాహన యజమాని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.
సరైన ధ్రువపత్రాలు లేని వాహ నాలపై విధి చండం విధించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ సునీల్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిననావికా దళ సేవకుడికి గ్రామస్తుల ఘన స్వాగతం






**బజార్ హత్నూర్ ఫిబ్రవరి 08 (డిడి9వార్త న్యూస్) :**బజార్ హత్నూర్ మండల కేశీద్రానికి చెందిన బొమ్మెడి లక్ష్మి – బొమ్మెడి సంజీవ్ల ఏకైక పుత్రుడు బొమ్మెడి రాకేష్ 15 సంవత్సరాలు భారత నౌక దళంలో దేశ సేవ చేసి ఆదివారం రోజు పదవి విరమణ పూర్తి చేసుకొని సొంత ఊరు బజార్ హత్నూర్ కు బొమ్మెడి రాకేష్ తిరిగి వస్తున్న సందర్బంగా బజార్ హత్నూర్ గ్రామ స్తులు,స్నేహితులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్య్రమంలో బజార్ హత్నూర్ గ్రామస్తులు, స్నేహితులు,బంధువులుమిత్రులు తదితరులుపాల్గొన్నారు.

# నేటి సాయంత్రం 5 దాటితే బయటి వ్యక్తులు ఉండొద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- స్పష్టం చేసిన నిజామాబాద్ సీపీ పి.సాయి చైతన్య




**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల వేళ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షలు కఠినతరం చేశారు. సోమవారం సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచార పర్వం ముగియనుందని, ఆ సమయం తర్వాత నియోజకవర్గంలో బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే స్థానికేతరులు తమ గమ్యస్థానాలకు వెళ్లిపోవాలని సీపీ సూచించారు. రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వార్డుల్లో సంచరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. సాయంత్రం 5 గంటల తర్వాత లాడ్జీలు, అతిథి గృహాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఏ ప్రయత్నం చేసినా ఉపేక్షించేది లేదని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై కలెక్టర్ ఆరా



**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఓటింగ్ సరళిని గమనించిన కలెక్టర్.. ఇప్పటివరకు ఎంతమంది ఉద్యోగులు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసిన వెంటనే, బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటు వంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవిబాబు, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భీమ్గల్‌లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా జబర్దస్త్ టీం ప్రచారం



**నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీమ్గల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరుకోవడంతో రాజకీయ సందడి నెలకొంది. ఆదివారం 1వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి యోగేశ్వర్ నర్సయ్యకు మద్దతుగా బుల్లెట్ భాస్కర్, నాటీ నరేశ్ వంటి ప్రముఖ జబర్దస్త్ నటులు రంగంలోకి దిగారు. వార్డు వీధుల్లో పర్యటిస్తూ అభ్యర్థి తరఫున ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నటులు మాట్లాడుతూ.. వార్డులోని క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన ఉండి, నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో తోడుండే మనసున్న నాయకుడు యోగేశ్వర్ నర్సయ్య అని కొనియాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తులను ఎన్నుకుంటేనే వార్డు అభివృద్ధి చెందుతుంది. కమలం గుర్తుపై ఓటు వేసి యోగేశ్వర్ నర్సయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుల్లితెర నటులను చూసేందుకు స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ అభిమాన నటులతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపడంతో ప్రచారంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన సీఎం కప్ నియోజకవర్గ పోటీలు

– సాలూరలో క్రీడాకారుల జోరు.. జిల్లా స్థాయికి ఎంపిక
– ప్రతిభ చాటిన బోధన్ అర్బన్, రెంజల్, సాలూర జట్లు







**బోధన్, నిజామాబాద్ జిల్లా, 08 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** గ్రామీణ క్రీడాకారుల సత్తా చాటేందుకు వేదికైన సీఎం కప్ రెండో ఎడిషన్ నియోజకవర్గ స్థాయి పోటీలు ఆదివారం సాలూర మండల కేంద్రంలో అట్టహాసంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం క్రీడాకారుల కేరింతలతో హోరెత్తింది. ఐదు మండలాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభతో మైదానాన్ని రక్తికట్టించారు. ముందుగా ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శశిభూషణ్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కవాతు క్రమశిక్షణకు అద్దం పట్టింది. కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగాయి. క్రీడాకారులు పాయింట్ల కోసం పట్టుదలతో పోరాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ఉత్సాహపరిచారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. పురుషుల విభాగం కబడ్డీ హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో రెంజల్ జట్టు విజేతగా నిలవగా, నవీపేట్ జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. మరో విభాగంలో బోధన్ అర్బన్ జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, ఎడపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్ బోధన్ అర్బన్ జట్టు అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించగా, ఎడపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. మహిళల విభాగం కబడ్డీ బోధన్ అర్బన్ జట్టు విజేతగా నిలిచి సత్తా చాటగా, బోధన్ రూరల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఖో–ఖో పరుగు పందెంలా సాగిన ఈ పోటీలో బోధన్ రూరల్ ప్రథమ, రెంజల్ ద్వితీయ స్థానాలను దక్కించుకున్నాయి. వాలీబాల్ ఆతిథ్య సాలూర జట్టు విజేతగా నిలవగా, బోధన్ అర్బన్ రన్నరప్‌గా నిలిచింది. పోటీల ప్రారంభంలో నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌లో సాలూర జట్టు తమ క్రమశిక్షణతో ప్రథమ బహుమతిని గెలుచుకోగా బోధన్ రూరల్ రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్‌లు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులు ఈ వేదికను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతల బహుమతులను అందజేశారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రాజీ మంజూష, నాగయ్య, సర్పంచ్ లావణ్య, గ్రామస్తులు ఇల్తెపు శంకర్, అల్లే జనార్దన్, సోక్కం రవి, లింబూర్ లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ స్కాం.. రూ. 270 కోట్ల మోసం




**హైదరాబాద్, ఫిబ్రవరి 8 :** కూకట్‌పల్లిలో రియల్ ఎస్టేట్ పేరుతో పలువురు బాధితులను వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ మోసం చేసింది. బాధితులు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) అధికారులకి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో ఈ సంస్థపై అధికారులు కేసు నమోదు చేశారు.పోలీసుల చర్యలు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి వై జంక్షన్ సమీపంలో వైట్ వాటర్స్ పేరుతో అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఈ సంస్థ, వందలాది మంది కొనుగోలుదారులను నిలువునా ముంచింది. సుమారు 500 మంది కష్టమర్ల నుంచి దాదాపు రూ. 270 కోట్లు వసూలు చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ పేరుతో డబ్బు వసూలు చేశారని ఫిర్యాదులో తెలిపారు.న్యాయం చేయాలి. .బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ యజమాని అజయ్‌పై సైబరాబాద్ జూఔ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీవిత కాల కష్టాన్ని ప్లాట్ల కోసం పెట్టుబడిగా పెట్టామని తమకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించి తమ డబ్బును తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంఈవోల తీరుపై కలెక్టర్ ఆగ్రహం స్కాలర్‌షిప్ దరఖాస్తుల జాప్యంపై 22 మందికి నోటీసులు



**రామగిరి :** ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడంలో జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యంపై నల్గొండ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ( తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి లక్ష్యాన్ని జనవరి 30తో పూర్తి చేయాల్సి ఉండగా జిల్లాలో 22 మంది మండల విద్యాధికారులు పూర్తి చేయకపోవడంపై స్పందించిన కలెక్టర్ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లావ్యాప్తంగా షోకాజ్ నోటీసులు అందుకున్న ఎంఈవోలు 3,122 మంది విద్యార్థుల దరఖాస్తులను జనవరి 30లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా 2,320 మాత్రమే పూర్తి చేశారు. దీంతో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాల గడువులను పాటించడంలో విఫలమైనందుకు జిల్లా కలెక్టర్ ఈనెల 6న షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ బయటికి పోకుండా ఇచ్చినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రోజుల్లో సంతృప్తికరమైన వివరణలు సమర్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ జనవరి 30వ తేదీ గడువుగా నిర్ణయించారు. అయితే క్షేత్రస్థాయిలో దానిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తుంది.

# స్వగ్రామానికి మావోయిస్టు చందర్ మృతదేహం కన్నీటి పర్యంతమైన ఇస్రోజీవాడి





**కామారెడ్డి, ఫిబ్రవరి 8:** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు నేత లోకోటి చందర్ అలియాస్ స్వామి మృతదేహం (ఆదివారం) ఆయన స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడికి చేరుకుంది. చందర్ మృతదేహాన్ని చూడగానే కుటుంబసభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నివాళుర్పించిన పౌరహక్కుల సంఘాల నేతలుచందర్ అంత్యక్రియల నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఇస్రోజీవాడికి తరలివచ్చారు. చందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దశాబ్దాలుగా ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.'ఆపరేషన్ కగార్' నిలిపివేయాలిఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గడ్చిరోలిలో జరిగిన ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్ పూర్తిగా బూటకమని వారు ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలను, విప్లవకారులను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని నినదించారు.ప్రభుత్వాలు తుపాకీ గుళ్లతో సమస్యలను పరిష్కరించలేవని, నిర్బంధాలను ఆపాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. భారీగా తరలివచ్చిన జనం మధ్య మావోయిస్టు చందర్ అంత్యక్రియలు నిర్వహించారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే



**ఇల్లెందు, ఫిబ్రవరి 8:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ కేసీఆర్ సీఎం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు భారీగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు.ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు ఔజర్ లోద్, రాంగోపాల్, అరుణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే నలుగురు అనుచరులు అనేక దౌర్జన్యాలకు, దందాలకు పాల్పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బీఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఇల్లెందును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మా హయాంలో మంజూరైన పనులు చేసిన అభివృద్ధిని ప్రస్తుతం ఎమ్మెల్యే తాను చేసినట్టుగా చెప్పుకుంటున్నారని.. ఇల్లెందు మున్సిపాలిటీని 350 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌దేనని అన్నారు.మా హయాంలో ఇల్లెందు బస్ డిపో, పట్టణంలో రోడ్ల విస్తీర్ణం, సీసీ రోడ్లు, వంద పడకల ఆస్పత్రి, పట్టణ ప్రగతి కింద పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నిలిచి ఇల్లెందుకు నీటి సమస్యను శాశ్వతంగా తీర్చమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని.. మేము మంజూరు చేసిన పనులనే వారు శంకుస్థాపన చేస్తూ చేసినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టే



**సూర్యాపేట జిల్లా, ఫిబ్రవరి 08 :** బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం వాడవాడల జోరుగా కొనసాగుతోంది. సూర్యాపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జనాలు గులాబీ దండుకు బ్రహ్మరథం పడుతున్నారు. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికి మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు మద్దతు ప్రకటిస్తున్నారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రెండేళ్లలో అభివృద్ధి శూన్యం.. అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిండ్రు.. కేసీఆర్ ఇచ్చినయే కోతలు పెడుతున్నరు తప్ప కొత్తగా ఏమన్నా ఇచ్చిండ్రా.. ? అని ప్రశ్నించారు. రూ.2 వేల పెన్షన్ రూ.4 వేలు చేస్తామన్నారు .మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలన్నరు. ప్రతీ విద్యార్థి చదువుకు అకౌంట్లో రూ.5 లక్షలు పడ్డాయా..? జాబ్ క్యాలెండరుతో మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు అన్నరు. .రూ.10 వేలు రైతుబంధు రూ.15 వేలకు పెంచుతామన్నరు.రైతు బీమా, సన్నోడ్లకు బోనస్ విషయంలోనూ రైతులకు మొండిచెయ్యే..ఆడపిల్ల పెండ్లికి కేసీఆర్ ఇచ్చిన లక్ష తప్ప..˜లం బంగారం ఇయ్యకనే పాయె..ఇలా కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల ప్రజలను మోసం చేసింది..రెండేళ్లుగా తట్టెడు మట్టిపొయ్యని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లడుగుతుందన్నారు.కాంగ్రెసోళ్లు ఏం సాధించారని ఓట్లడుగుతున్నారో నిలదీయండి..వాళ్లు రెండేళ్లలో పెంచి పోషించినవి ఏమిటో మీ అందరికి తెలిసిందే..కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అవినీతి పెరిగింది తప్ప.. రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు..కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టేనన్నారు జగదీష్ రెడ్డి.పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్దే మీ కండ్ల ముందు కనబడుతుంది..అందుకే అభివృద్ధికి చిరునామాగా ఉన్న కారు గుర్తుకు ఓటెయ్యండి. అన్నివార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండని జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ట్రైకార్ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.

# పాడి గేదెల పేరుతో భారీ మోసం పశువులను ఇంటికే పంపిస్తామంటూ



**కామారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 8 :** కామారెడ్డి జిల్లాలో పాడి గేదెల పేరుతో భారీ సైబర్ మోసంజరిగింది. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన చాకలి రమేశ్ అనే రైతు నుంచి సైబర్ కేటుగాళ్లు రూ.8.84 లక్షలు కాజేశారు..యూట్యూబ్ రీల్స్ ద్వారా మోసం.రైతు రమేశ్ యూట్యూబ్‌లో రీల్స్ చూస్తున్న సమయంలో, తక్కువ ధరకు పాడి గేదెలను హోమ్ డెలివరీ చేస్తామంటూ ఓ పోస్ట్ కనిపించింది. ఆ పోస్ట్‌లో ఉన్న సెల్ నెంబర్‌కు కాల్ చేయగా, అవతలి వ్యక్తులు నమ్మకంగా మాట్లాడి డీల్ ఖరారు చేసినట్లు సమాచారం.లింక్ పంపిన కేటుగాళ్లుపాడి గేదెలను హోమ్ డెలివరీ చేయడం కోసం ఆన్‌లైన్‌లో డబ్బులు పంపాలని సదరు రైతుకు ఓ లింక్‌ను పంపించారు. వారి మాటలు నమ్మిన రైతు రమేశ్.. విడతలవారీగా మొత్తం రూ.8.84 లక్షలు పంపించాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా పాడి గేదెలు హోమ్ డెలివరీ కాకపోవడంతో రైతు రమేశ్ అవతలి వ్యక్తికి ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

# ఇందిరమ్మ ఇళ్లు డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



**హైదరాబాద్, ఫిబ్రవరి 08** ఇళ్లు లేని పేదలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. తెలంగాణలో త్వరలోనే మున్సిపాలిటీలలోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం లేనివారికి జీ ప్లస్ 2 తరహాలో నివాసాలు నిర్మించి ఇస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేస్తోందన్న ఆయన.. రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమన్నారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే సగానికి పైగా జిల్లాలలో నిర్మాణ పనులు మందకొడిగా జరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో 53 శాతం మాత్రమే పురోగతిలో ఉన్నాయని లెక్కలు చెప్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో ఏప్రిల్ నుంచి మళ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయిస్తున్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌ని మినహాయించి తెలంగాణ వ్యాప్తంగా 3,69,014 ఇళ్లను కేటాయించారు. ఇందులో రెండున్నర లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తైంది.మిగతా ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి.మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం.. ఇళ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకూ 4 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసింది. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ఈ నిధులు విడుదల చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక కొరత కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అలాగే ఇటుక, ఉక్కు, సిమెంట్ ధరలు పెరగటం కూడా ఓ కారణంగా భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో పలు సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆశించినంత వేగంగా జరగడం లేదని తెలుస్తోంది.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**శ్రీశైలం, ఫిబ్రవరి 08:** నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ రోజు.. ఆదివారం ఉదయం 9.00 గంటలకు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పి. రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావుతోపాటు అర్చకులు, వేద పండితులు యాగశాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రారంభ పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు భేరీ పూజ, భేరీ తాండవం, సకల దేవతలను ఆహ్వానిస్తూ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తారు. 9వ తేదీ నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం జరగనుంది.ఇక శివదీక్షా భక్తులకు ఆదివారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకు శ్రీమల్లికార్జున స్వామి వారి స్పర్శ దర్శనం కల్పిస్తారు.ప్రతి రోజూ ఉదయం 4 నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించనున్నారు.సాధారణ భక్తులందరూ శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది.శివదీక్షా భక్తులకు జ్యోతిర్ముడులు సమర్పించుకునే సదుపాయాలను కల్పించారు.ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అంటే.. 11 రోజుల పాటు నిర్వహించనున్నారు. మరోవైపు.. ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డితోపాటు ఆలయ కమిటీ సభ్యులు కలిసి.. ఆహ్వానించారు.

# జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు: ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్



**ఏలూరు, ఫిబ్రవరి 8:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించిన వ్యవహారంపై ఏలూరు జిల్లా కైకలూరు ఎమ్మెల్యే(బీజేపీ) కామినేని శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. (ఆదివారం) ఏలూరులో మీడియా సమావేశంలో మాట్లాడిన కామినేని, గత ప్రభుత్వ (వైసీపీ) తీరుపై మండిపడ్డారు.కోట్లాదిమంది మనోభావాలు దెబ్బతిన్నాయికల్తీ నెయ్యి వ్యవహారం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని కామినేని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ప్రసాదం విషయంలో ఇంతటి అపచారం జరగడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు.డైవర్షన్ పాలిటిక్స్..లడ్డూ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసీపీ నాయకులు కులాల అంశాన్ని తెరపైకి తెస్తున్నారని కామినేని ఆరోపించారు. 'తప్పు చేశారు కాబట్టే, దాని నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. లడ్డూ ఇష్యూను పక్కదారి పట్టించేందుకే (కమ్మ-కాపు కులాల ప్రస్తావన తెస్తున్నారు' అని ఆయన విమర్శించారు.వైసీపీకి భవిష్యత్తు లేదుగత ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకే పరిమితమైందని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆ పార్టీకి ఆ 11 సీట్లూ రావని కామినేని జోస్యం చెప్పారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలు వైసీపీ వైఖరిని గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

# అంబటి రాంబాబుకు బిగ్ షాక్.. పీటీ వారెంట్ జారీ



**గుంటూరు జిల్లా, ఫిబ్రవరి 8 :** మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబు కేసుకు సంబంధించి పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. గతేడాది నవంబర్ 12న మెడికల్ కాలేజీల పీపీపీ మోడల్‌ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు తోసుకుని వెళ్లారు. ఈ ఘటనపై అప్పట్లోనే పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. అంబటి రాంబాబు అప్పట్లో పోలీసులు అడ్డుకున్నా.. బారికేడ్లను తోసుకుని ఆందోళనలో పాల్గొన్నారని, ఈ విషయంపై కేసు దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పీటీ వారెంట్ లో ప్రస్తావించారు.కోర్టుకు అంబటి..పోలీసులు ఈనెల (ఫిబ్రవరి) 11వ తేదీ లోపు అంబటి రాంబాబును కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. దీంతో అంబటిని రేపు(సోమవారం) మొబైల్ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం. అంబటి రాంబాబుకు సంబంధించిన కస్టడీ పిటిషన్‌పై రేపు మొబైల్ కోర్టు తీర్పు ప్రకటించనుంది.

# శ్రీకాకుళం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8 :** శ్రీకాకుళం జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నందిగాం సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆయా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికుల సమాచారంతో శ్రీకాకుళం జిల్లా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదానికి కారణమిదే..జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగివున్న వ్యాన్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. మృతులు దాలయ్య, మోహినమ్మగా గుర్తించారు. వీరంతా ఒడిశా రాష్ట్రానికి చెందిన సున్నాపురం గ్రామస్తులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఐదుగురిని వెంటనే టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది.అధిక వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే..జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి పక్కన ఆగి ఉండే వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ ప్రమాదానికి అధిక వేగం, రోడ్డు పక్కన సరైన హెచ్చరికలు లేకుండా వాహనం ఆగివుండటం, డ్రైవర్ నిర్లక్ష్యం వంటి కారణాల వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్, వైవీ సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి: వినోద్ బన్సల్



**తిరుపతి, ఫిబ్రవరి 8:** తిరుమల వేంకటేశ్వర స్వామివారి లడ్డూప్రసాదం విషయంలో జరిగిన ఘోర తప్పిదాన్ని విశ్వ హిందూ పరిషత్ (ఎవూ) జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ తీవ్రంగా ఖండించారు. వైస్ జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో రసాయనాల వాడకం అనేది కేవలం ఒక సాధారణ తప్పిదం కాదని ఆగ్రహించారు. ఇది హిందూ సమాజపు విశ్వాసాలు, ఆచారాలు, సంప్రదాయాలపై జరిగిన వ్యవస్థీకృత, దీర్ఘకాల దాడి అని ధ్వజమెత్తారు. హిందూ వ్యతిరేక మనస్తత్వంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారు వినోద్ బన్సల్.లడ్డూని రసాయనాలతో అపవిత్రం చేశారు..వైసీపీ హయాంలో ఘోర నిర్లక్ష్యం వహించినందుకు గాను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ధార్మిక విశ్వాసాలను అవమానించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని హెచ్చరించారు. కోట్లాది మంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను రసాయనాలతో అపవిత్రం చేయడం దారుణమని అన్నారు. జగన్ హయాంలో దేవాలయాల పవిత్రతను కాపాడటంలో పాలకమండలి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హిందూ విశ్వాసాలపై, సంప్రదాయాలపై జరిగిన నిర్లక్ష్యం, వ్యతిరేక చర్యలను ఉపేక్షించకూడదని హెచ్చరించారు. దేవాలయాల పరిరక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు పటిష్ట చర్యలు తీసుకోవాలని వినోద్ బన్సల్ కోరారు.

# ఆలయాల ఆగమ విధానాల్లో జోక్యం చేసుకోవద్దు అధికారులకు మంత్రి ఆనం కీలక ఆదేశాలు




**నెల్లూరు, ఫిబ్రవరి 8 :** శైవక్షేత్రాల్లో మూలస్థానేశ్వరస్వామి ఆలయం చాలా ప్రతిష్ట కలిగిన దేవాలయమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. నూతన పాలక మండలి సమష్టి కృషితో పనిచేయాలని సూచించారు. పదవిని బాధ్యతగా భావించి భక్తులకి సేవలు అందించాలని కోరారు. ఆలయ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయాలని మార్గనిర్దేశం చేశారు. నెల్లూరు జిల్లాలోని మూలపేట శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి హాజరయ్యారు. స్వామిని దర్శించుకొని మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రుల సమక్షంలో చైర్మన్ పుట్టా అజయ్ కుమార్ రెడ్డి, పది మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడారు.ఆలయాల్లో సామాన్య భక్తులకి పెద్దపీట..ఆలయాల్లో సామాన్య భక్తులకి పెద్దపీట వేయాలన్నది సీఎం చంద్రబాబు నిర్ణయమని చెప్పుకొచ్చారు. ఆలయాల ఆగమ విధానాల్లో దేవదాయ శాఖ అధికారులు జోక్యం చేసుకోవద్దని ఆదేశించారు. ఆగమ పండితుల సూచనలు, సలహాలతో అధికారులు ముందుకెళ్లాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దిశానిర్దేశం చేశారు.పాలకమండలి మంచి పేరు తెచ్చుకోవాలి: మంత్రి నారాయణభక్తులకి సేవలు అందించి పాలకమండలి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. ఈనెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మార్గనిర్దేశం చేశారు. 2018లో ఈ ఆలయ కోనేరు అభివృద్ధికి రూ.6.80 కోట్లు కేటాయించామని ప్రస్తావించారు. మంత్రి ఆనం సహకారంతో నెల్లూరు సిటీలోని అన్ని ఆలయాల అభివృద్ధి జరుగుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఏపీలో మళ్లీ ఎలక్షన్ ఫీవర్ స్థానిక సంస్థలకు ఎన్నికలు




**అమరావతి, ఫిబ్రవరి 08:** ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యాలయం నుంచి అసెంబ్లీల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఎన్నికలు అప్పుడేనా.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా 13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

# తిరుపతి లడ్డూ పవిత్రతను దెబ్బతీశారు: పల్లా శ్రీనివాసరావు ధ్వజం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వేంకటేశ్వర స్వామి కల్తీ లడ్డూ విషయంలో మాజీ సీఎం జగన్‌నే బాధ్యుడిని చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక లాభాల కోసమే ఇదంతా చేశారని ధ్వజమెత్తారు. ఏడుకొండల స్వామి లడ్డూని కల్తీ చేసిన దోషులను శిక్షించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు.వైసీపీ నేతలు నానా యాగి చేస్తున్నారు..ఆదివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలో హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కెమికల్స్ వాడారని ఆరోపించారు. ఇప్పుడేమో లడ్డూలో కొవ్వు కలవలేదంటూ వైసీపీ నేతలు నానా యాగి చేస్తున్నారని ధ్వజమెత్తారు.. అసలు పాలతో వచ్చిన నెయ్యి కాదని.. పామ్ ఆయిల్ కెమికల్ కలిపి లడ్డూని తయారు చేశారని స్పష్టంగా సిట్ అధికారులు ఇచ్చిన రిపోర్టులు చెబుతున్నాయని ప్రస్తావించారు.వేంకటేశ్వర స్వామి జోలికెళ్లి ఇబ్బందులు పడొద్దు..ఆ కెమికల్స్ ఎక్కడి నుంచి తయారు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. జగన్ హయాంలో తిరుపతి లడ్డూ పవిత్రతను దెబ్బతీశారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహించారు. వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి జోలికెళ్లి ఇబ్బందులు పడొద్దని హితవు పలికారు. ప్రజలకు తెలియాలని వాస్తవాలు చెబుతున్నామని అన్నారు. టీటీడీ లడ్డూలో పామ్ ఆయిల్, కెమికల్ కలిపింది వాస్తవమని చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో ఈ విషయంపై చర్చిస్తామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జగన్‌కు సూటి ప్రశ్నలు వేసిన నాగబాబు




**అమరావతి, ఫిబ్రవరి 08:** కులం అనేది బై బర్త్.. కానీ బై ఛాయిస్ కాదని జనసేన పార్టీ ఎమ్మెల్సీ కె.నాగబాబు స్పష్టం చేశారు. కానీ ఎలా బతకాలో మనం నిర్ణయించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రాక్టికల్‌గా ఉంటూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం నాడు తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో విడుదల చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలకు పలు ప్రశ్నలు సంధించారు. ఆయన ఏమన్నారంటే.. 'పెద్ద సంఖ్యలో ఉన్న కులాలు.. చిన్న సంఖ్యలో ఉన్న కులాల వారిని ప్రోత్సహించాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక శాతం ఉన్న కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని పవన్ ప్రకటించారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నలభై శాతం కాపులు ఉన్నప్పటికీ.. బీసీ సోదరుడు కొణతాల రామకృష్ణకు టికెట్ ఇచ్చారు. కాపులు, బీసీలు కలిసి పని చేసి రామకృష్ణను గెలిపించుకున్నారు."విశాఖపట్నం సౌత్‌లో కూడా కుల సమీకరణలు పక్కన పెట్టి బీసీ యాదవ సోదరుడు వంశీ కృష్ణకి సీటు ఇచ్చారు. కులాలను పక్కన పెట్టి.. అందరూ సమానమనే భావనతో పవన్ ముందుకు సాగుతున్నారు. వైసీపీ నాయకులకు ముని శాపం ఉంది.. వారు నిజాలు చెబితే.. తల వెయ్యి ముక్కలయ్యి చస్తారు. నోరు విప్పితే చాలు.. అబద్ధాలు.. బూతులు.. ఇవే వారికి తెలుసు. చిన్న అవకాశం వచ్చినా కులాలను రెచ్చగొట్టి.. కుల రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. ముఖ్యమంత్రిని బండ బూతులు తిడితే జైల్లో పెట్టక ముద్దు పెట్టుకుంటారా?. ఇలాంటి వారికి కులాన్ని ఆపాదించి కుల చిచ్చు పెట్టేవారిని కూడా అరెస్టు చేస్తే దరిద్రం వదలిపోతుంది. కాపులు తాగుబోతులు, తిరుగుబోతులు అని పిచ్చిపిచ్చిగా మాట్లాడే అంబటి రాంబాబు లాంటి వాడిని రంగా బొమ్మ పక్కన రాంబాబు బొమ్మ పెట్టిన వైసీపీ నేతలను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా..? 2024 ఎన్నికలలో గ్రేటర్ రాయలసీమ ప్రాంతాలలో కాపు, బలిజలు 20 శాతం వరకు ఉన్నా ఒక్క ఎంపీ సీటు ఇవ్వలేదు. 74 అసెంబ్లీ సీట్లలో ఒకే ఒక్క సీటు మాత్రమే కాపులకు ఇచ్చారు."మరి పేర్ని నానీ, అంబటి రాంబాబు వంటి వారు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ప్రశ్నించారా?. రాజంపేట బలిజలు ప్రాతినిధ్యం వహిస్తున్న సీటు.. సాయి ప్రతాప్ అక్కడ నుంచే కేంద్రమంత్రి అయ్యారు. జగన్ ఆ తర్వాత మిథున్ రెడ్డికి ఈ సీటు ఇస్తే.. టైగర్ అంబటి, లయన్ పేర్ని నానీ ఎక్కడ నిద్రపోయారు?. మీకు అంత ధైర్యం ఉంటే.. అసలు మీరు ఆ పార్టీలో ఎందుకుంటారు. పిఠాపురంలో మిథున్ రెడ్డిని పెట్టి పవన్ కళ్యాణ్‌ను ఓడించేందుకు తెగ పాకులాడారు. ఇప్పుడు మిథున్ రెడ్డిని కాకుండా మీతో ఎందుకు మాట్లాడిస్తున్నారు.. మీకు ఆలోచించే బుర్ర ఉందా? అసలు వంగవీటి రంగా ఫొటో పక్కన అంబటి ఫొటో పెట్టమని చెప్పిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయండి. మీ 11 సీట్లలో ఆరు సీట్లు పోయే ఐడియా ఇది. రంగా గారిపై అభిమానం ఉంటే.. వారి అబ్బాయి రాధాకు సీటు ఇవ్వకుండా బయటకు ఎలా పంపారు."రంగాని తిట్టిన గౌతంరెడ్డికి సీటు ఇవ్వడమే కాకుండా.. ఫైబర్ నెట్ ఛైర్మన్‌ను చేసింది జగన్ కాదా? కాపులు అని చెప్పుకుంటూ... జగన్‌ను సపోర్టు చేసేవారిని ఒక్కటే పెట్టుకున్నప్పుడు ఈ సో కాల్డ్ కాపులు ఏమయ్యారు?. ఏం జగనన్నా .. మాకు సీకే నాయుడు, కోడి రామ్మూర్తినాయుడు వంటి కాపు లీడర్లు లేరా.. వారి పేర్లు ఎందుకు పెట్టలేదని ఎప్పుడైనా అడిగారా? కాపులను మోసం చేసిన జగన్‌ను ముందు ప్రశ్నించి.. ఆ తర్వాత పవన్‌ను అడగండి. ఇది జెన్‌జీ జనరేషన్.. కుర్రాళ్లు యమ స్పీడుగా ఉన్నారు. మీరు ఇంకా రాంబాబు రాంబాబు అంటూ రాజనాల నాటి రాజకీయమే చేస్తామంటే.. ఈ



## ఆ ప్రోగ్రాంలో 3 కోట్లు వచ్చాయా క్లారిటీ ఇచ్చిన జబర్దస్త్ నటుడు

కమెడియన్ సుదర్శన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కుటుంబం, భవిష్యత్ ప్రణాళికల గురించి వివరంగా మాట్లాడారు. ఈ సంభాషణలో ఆయన నెల్లూరుతో తన అనుబంధం, సినిమా పరిశ్రమలో ఎదురైన కొన్ని ఆసక్తికర సంఘటనలు, రాబోయే చిత్రం హే భగవాన్ విశేషాలను పంచుకున్నారు. సుదర్శన్ తన స్వస్థలం నెల్లూరుతో తనకు ఉన్న బలమైన బంధాన్ని వివరించారు. నెల్లూరుకు వెళ్లినప్పుడు తన స్నేహితుల నుంచి లభించే అభిమానం, మద్దతు అద్భుతంగా ఉంటాయని తెలిపారు. పరిశ్రమలో సగం మందికి తన పేరు నెల్లూరు సుదర్శన్ గానే తెలుసని ఆయన పేర్కొన్నారు. అయితే, గుండు సుదర్శన్ వంటి ఇతర నటుల వల్ల పేరు విషయంలో కొంత గందరగోళం ఏర్పడుతుందని, బుక్ మై షోలో కూడా తన ఫోటోకు బదులు వేరొక సుదర్శన్ ఫోటో వస్తుంటుందని సరదాగా పంచుకున్నారు. నెల్లూరులో తన స్నేహితుడు సునీల్ ప్రతి సినిమా విడుదలప్పుడు బ్యానర్లు ఏర్పాటు చేస్తారని, ప్రొడ్యూసర్లు, హీరోలు తన కోసం ప్రీమియర్ షో టికెట్లు ఇస్తారని తెలిపారు. తాను నటించిన సినిమాలలో దాదాపు 50 శాతం సినిమాలకు నెల్లూరులో ఒక షోను స్నేహితులు ఏర్పాటు చేస్తారని, సామజవరగమన వంటి చిత్రాలకు కూడా ఇదే మద్దతు లభించిందని చెప్పారు.తల్లిదండ్రులు తనపై ఎప్పుడూ ఎలాంటి ఒత్తిడి పెట్టలేదని, ప్రస్తుతం తన స్థానం చూసి చాలా సంతోషిస్తున్నారని సుదర్శన్ తెలిపారు. బయటవారు తమ అబ్బాయి ఎక్కడ అని అడిగినప్పుడు, సినిమా ఇండస్ట్రీలో అని చెప్పగానే పెద్దవారికి హీరో అనే భావన ఉంటుందని ఆయన అన్నారు. సినిమా పరిశ్రమలో కోట్లు సంపాదిస్తారనే అపోహ సమాజంలో ఉందని, తన కుటుంబ సభ్యులు కూడా అటువంటి ప్రశ్నలు ఎదుర్కొంటారని వివరించారు. అయితే, ఒక సినిమాకు ఎంత వస్తుంది, దాని తర్వాత వచ్చే గ్యాప్ వంటి పరిశ్రమలోని కష్టాలను తన తల్లిదండ్రులు, సోదరుడు అర్థం చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు.సుమ క్యాష్ ప్రోగ్రాంలో తాను ఐదు, ఆరు సార్లు పాల్గొన్నానని, ప్రతిసారి 70-80 లక్షలు "గెలుచుకున్నాను" అని సుదర్శన్ హాస్యంగా గుర్తుచేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు దీనిని నిజంగానే తాను సంపాదించిన డబ్బు అని నమ్ముతుంటారని, తాను దాదాపు మూడున్నర నుంచి నాలుగు కోట్ల రూపాయలు గెలుచుకున్నానని అనుకుంటారని నవ్వుతూ చెప్పారు. తాను కేవలం సరదాగా ఫ్లాట్లు కొంటున్నాను అని చెప్పానని, ప్రజలు దీనిని సీరియస్ గా తీసుకున్నారని అన్నారు.తన రాబోయే చిత్రం హే భగవాన్ గురించి మాట్లాడుతూ, ఇది ఒక డిఫరెంట్ బిజినెస్ నేపథ్యంలో సాగే రియల్ స్టోరీ లాంటిదని సుదర్శన్ వెల్లడించారు. ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్ అని, హీరో సుహాస్ పక్కన తను ఫన్ క్యారెక్టర్‌లో కనిపిస్తానని చెప్పారు. టీజర్ విడుదలైనప్పటి నుంచి చిత్రంలో ఫాదర్ బిజినెస్ ఏమిటని ప్రజలు ఆసక్తిగా ఉన్నారని, దీనిపై చాలా ఊహాగానాలు ఉన్నాయని తెలిపారు. గోటీలు బిజినెస్, బెగ్గర్స్ కాంట్రాక్టు, సెప్టిక్ ట్యాంక్ వంటి విభిన్న ఆలోచనలు వచ్చాయని, అయితే ఇది ఒక సర్ప్రైజ్ అని ఆయన అన్నారు. సినిమాను చూసిన తర్వాత తండ్రీ కొడుకుల బాండింగ్, బలమైన మహిళా పాత్రల అంశాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు గురిచేస్తాయని, వినోదాన్ని అందిస్తాయని సుదర్శన్ ఆశాభావం వ్యక్తం చేశారు. హే భగవాన్ అనే టైటిల్ సినిమాకు 200% సరిపోతుందని ఆయన నమ్మకంగా చెప్పారు.

## ఏడు ఫ్లాప్‌ల తర్వాత నాగార్జునకు హిట్ ఇచ్చిన చిత్రం



అక్కినేని నాగార్జున సూపర్ హిట్ చిత్రం 'ప్రెసిడెంట్ గారి పెళ్ళాం' వెనుక స్టోరీని రచయిత తోటపల్లి మధు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వివరించారు. 90వ దశకం ఆరంభంలో తాను చాలా బిజీగా ఉన్న సమయంలో, చిరంజీవి కోసం ఒక గ్రామీణ నేపథ్యం కలిగిన విభిన్నమైన కథను సిద్ధం చేయాలనే ఆశ మధుకు ఉండేదట. అక్కినేని నాగేశ్వరరావు నటించిన మంచి రోజులు వచ్చాయి చిత్రం నుంచి ఒక ఔట్‌లైన్‌ను తీసుకొని, రెండవ భాగాన్ని పూర్తిగా మార్చి, కొత్త పాత్రలతో ఈ కథను తీర్చిదిద్దారు. మొదట ఈ కథను కోదండరామిరెడ్డికి వివరించగా, ఆయన దీనిని పెద్ద హీరోలకు కాకుండా చిన్న హీరోలకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు. కొంతకాలం తర్వాత నిర్మాత దొరస్వామిరాజు నుంచి పిలుపు వచ్చింది. నాగార్జున కోసం కథ చెప్పమని అడగగా, మధు వెంటనే అంగీకరించారు. విమాన ప్రయాణంలోనే దొరస్వామిరాజుకు కథా వివరించగా, ఆయనకు బాగా నచ్చింది. అప్పట్లో కథ చెప్పకముందే అడ్వాన్స్ తీసుకునే అలవాటు మధుకు ఉండగా, దొరస్వామిరాజు వెంటనే అడ్వాన్స్ ఇచ్చారు. హైదరాబాద్ చేరుకున్నాక, అన్నపూర్ణ స్టూడియోలో వెంకట్ అక్కినేని, దొరస్వామిరాజు, కోదండరావి ఎరెడ్డిలకు కథను వివరించారు. మధు తన స్పాట్ ఇంప్రొవైజేషన్ నైపుణ్యంతో, డైలాగులతో సహా నాగార్జునకు 1 గంట 45 నిమిషాల పాటు కథను వివరించారు. నాగార్జున ఈ కథ విని ఎంతో హ్యాపీగా ఫీల్ అయ్యి, మధును కౌగిలించుకుని, ఈ సినిమా మాత్రమే కాదు, నా తదుపరి చిత్రాలకు కూడా మీరే రాయాలి అని కోరారు. అలాగే మద్రాసు నుంచి హైదరాబాద్ వచ్చేయమని పదేపదే చెప్పారు.ఈ చిత్రంలో నాదముని అనే పాత్రను తాను సృష్టించినప్పుడు, ఆ పాత్రను కోట శ్రీనివాసరావు చేయాలనుకున్నట్లు మధు తెలిపారు. అయితే, నాగార్జున మాత్రం కోట కాదు.. తాను చేస్తే చాలా బాగుంటుంది అని మధును బలవంతం చేశారట. తనకున్న కమిట్‌మెంట్ల కారణంగా(ఏడాదికి 20 చిత్రాలు రాయాలి), మధు సున్నితంగా తిరస్కరించారు. ఈ చిత్రంలో చంద్రమోహన్ పాత్ర ప్రాధాన్యతను మధు నొక్కి చెప్పారు. ఈ సినిమా తీస్తే చంద్రమోహన్ కోసమే తీయాలి అని పట్టుబట్టి, కోదండరామిరెడ్డితో చంద్రమోహన్‌ను ఎంపిక చేయించారు. మా అమ్మ నాన్న పెరుమాళ్ళు, మా ముత్తాత నాగయ్య లాంటి డైలాగులు చంద్రమోహన్ చెబితేనే సహజంగా ఉంటాయని మధు వివరించారు.దొరస్వామిరాజు తనకు మద్రాసులో పాండి బజార్‌లో ఫ్లాట్ కొనుక్కోవడానికి డబ్బు ఇచ్చిన కృతజ్ఞతతో మధు గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రానికి కన్నడ రీమేక్ హక్కుల విషయంలో దొరస్వామిరాజు మధుకు అదనంగా రెండు లక్షలు చెల్లించి, హక్కులు తీసుకున్నారని, అయితే 1992లో కన్నడలో రీమేక్‌లు చేయకూడదని ఒక రూల్ ఉండటంతో రీమేక్ ఆగిపోయిందని మధు తెలిపారు. ఆ తర్వాత సాయిప్రకాశ్ అనే దర్శకుడు అడగగా, మధు హళ్లి హీరో పేరుతో శివరాజ్ కుమార్ హీరోగా అదే కథను మార్చి కన్నడలో చేసి విజయం సాధించారు. దొరస్వామిరాజు డబ్బుకు ఆశపడకుండా, మీరు సొంతంగా చేసుకోండి అని చెప్పిన మంచితనానికి మధు ఎంతో రుణపడి ఉన్నారట. ప్రెసిడెంట్ గారి పెళ్ళాం అద్భుతమైన టీమ్ వర్క్‌తో రూపొందిన గొప్ప చిత్రమని తోటపల్లి మధు ఈ సందర్భంగా ప్రశంసించారు.



## ఇండస్ట్రీని మార్చేస్తున్న వైరల్ వయ్యారి?

శ్రీలీలకు టాలీవుడ్‌లో అవకాశాలు ఇక రానట్లేనా..? అందుకే ఆమె ఇండస్ట్రీ మార్చేస్తున్నారా..? ఇకపై అమ్మడి ఫోకస్ అంతా చెన్నైపైనే ఉండబోతుందా..? అందుకే తెలుగు కాదని తమిళ సినిమాలపై ఎక్కువగా కాన్సన్ట్రేట్ చేస్తున్నారా..? అసలేంటి సంగతి.. తెలుగమ్మాయికు తమిళ ఇండస్ట్రీ కలిసొస్తుందా..? చూద్దాం.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఈ బ్యూటీ ఎంతో మంది మదిని దోచేసింది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన నటన, అందం, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన క్యూట్‌నెస్‌తో ఈ బ్యూటీ ఎంతో మంది మదిని దోచేసింది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన నటన, అందం, డ్యాన్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సలు కొట్టేసి తన నటతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించినప్పటికీ, అవి చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలాయి. దీంతో కొన్ని రోజుల పాటు ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గాయి, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మళ్లీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. సక్సెస్ ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా అవకాశాలు క్యూ కట్టాయి.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సలు కొట్టేసి తన నటతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించినప్పటికీ, అవి చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలాయి. దీంతో కొన్ని రోజుల పాటు ఈ అమ్మడుకు తెలుగులో అవకాశాలు తగ్గాయి, తర్వాత పుష్ప2లో ఐటమ్ సాంగ్‌తో మళ్లీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. సక్సెస్ ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా అవకాశాలు క్యూ కట్టాయి.శ్రీలీలకు తెలుగులో రావాల్సిన దానికంటే ఎక్కువ గుర్తింపే వచ్చింది.. కొన్నిసార్లు విజయాలు తక్కువగానే ఉన్నా అవకాశాలు మాత్రం అదిరిపోయాయి. రెండేళ్ళ పాటు గుక్క తిప్పుకోకుండా సినిమాలు చేసారు ఈ బ్యూటీ. ఈ మధ్యే కాస్త ఖాళీగా మారిపోయారు ఈ డాక్టర్ గారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా.శ్రీలీలకు తెలుగులో రావాల్సిన దానికంటే ఎక్కువ గుర్తింపే వచ్చింది.. కొన్నిసార్లు విజయాలు తక్కువగానే ఉన్నా అవకాశాలు మాత్రం అదిరిపోయాయి. రెండేళ్ళ పాటు గుక్క తిప్పుకోకుండా సినిమాలు చేసారు ఈ బ్యూటీ. ఈ మధ్యే కాస్త ఖాళీగా మారిపోయారు ఈ డాక్టర్ గారు. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా.ఉస్తాద్ కూడా ఇప్పుడు సైన్ చేసిన సినిమా కాదు.. ఏడాదిన్నర కిందే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు శ్రీలీల. ఇది మినహా తెలుగులో పెద్దగా సినిమాలు చేయట్లేదు ఈ బ్యూటీ. పైగా వరస ఫ్లాపులు బాగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ టైమ్‌లో శ్రీలీల ఫోకస్ అంతా తమిళ, హిందీ వైపు వెళ్తుంది. ఇప్పటికే తమిళంలో పరాశక్తితో డెబ్యూ చేసారు శ్రీలీల.ఉస్తాద్ కూడా ఇప్పుడు సైన్ చేసిన సినిమా కాదు.. ఏడాదిన్నర కిందే ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు శ్రీలీల. ఇది మినహా తెలుగులో పెద్దగా సినిమాలు చేయట్లేదు ఈ బ్యూటీ. పైగా వరస ఫ్లాపులు బాగా ఇబ్బంది పెడుతున్నాయి. ఈ టైమ్‌లో శ్రీలీల ఫోకస్ అంతా తమిళ, హిందీ వైపు వెళ్తుంది. ఇప్పటికే తమిళంలో పరాశక్తితో డెబ్యూ చేసారు శ్రీలీల.పరాశక్తి ఫ్లాప్ అయినా.. తమిళం నుంచి శ్రీలీలకు ఆఫర్స్ మొదలయ్యాయి. తాజాగా ధనుష్, రాజ్ కుమార్ పెరియసామి సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఈ భామ. మరిన్ని సినిమాలు కూడా ఈ భామ చెంతకు వస్తున్నాయి. గతంలో కృతి శెట్టి, తమన్నా, మీనాక్షి చౌదరి ఇలా చాలా మంది హీరోయిన్లు ముందు తెలుగు.. ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యారు.పరాశక్తి ఫ్లాప్ అయినా.. తమిళం నుంచి శ్రీలీలకు ఆఫర్స్ మొదలయ్యాయి. తాజాగా ధనుష్, రాజ్ కుమార్ పెరియసామి సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్‌గా ఎంపికయ్యారు ఈ భామ. మరిన్ని సినిమాలు కూడా ఈ భామ చెంతకు వస్తున్నాయి. గతంలో కృతి శెట్టి, తమన్నా, మీనాక్షి చౌదరి ఇలా చాలా మంది హీరోయిన్లు ముందు తెలుగు.. ఆ తర్వాత తమిళంలో బిజీ అయ్యారు.



## పింక్ డ్రెస్‌లో క్యూట్‌గా.. ఈషా రెబ్బా బ్యూటిఫుల్

ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అందచందాలతో అందరి మనసు దోచే ముద్దుగుమ్మ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా పింక్ డ్రెస్‌లో తన క్యూట్ నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల చిన్నది ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మతి పోగొడుతుంది. తాజాగా పింక్ డ్రెస్‌లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.అందాల చిన్నది ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో కుర్రకారు మతి పోగొడుతుంది. తాజాగా పింక్ డ్రెస్‌లో దిగిన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే అయినా తన అంద చందాల మంది ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతక ముందు అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ స్టార్ట్ చేసింది.లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే అయినా తన అంద చందాల మంది ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతక ముందు అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ స్టార్ట్ చేసింది.ఇక ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా మెరవగా, చాలా సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా, కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిసింది. తన నటనతో ఎంతో మంది మదిని దోచుకుంది. ఇక ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా మెరవగా, చాలా సినిమాల్లో సెకండ్ హీరోయిన్‌గా, కొన్ని సినిమాల్లో కీలక పాత్రల్లో మెరిసింది. తన నటనతో ఎంతో మంది మదిని దోచుకుంది.ముఖ్యంగా తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని చెప్పాలి. దీంతో తమిళ, మలయాళం వైపు వెళ్లి అక్కడే వరసగా సినిమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ తెలుగులో ఓం శాంతి శాంతి శాంతి: మూవీలో నటించి, మరోసారి తెరపై సందడి చేసింది.ముఖ్యంగా తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదని చెప్పాలి. దీంతో తమిళ, మలయాళం వైపు వెళ్లి అక్కడే వరసగా సినిమాలు చేస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటుంది. ఇక రీసెంట్‌గా ఈ బ్యూటీ తెలుగులో ఓం శాంతి శాంతి శాంతి: మూవీలో నటించి, మరోసారి తెరపై సందడి చేసింది.ఈ ముద్దుగుమ్మ వరస సినిమాలతో బిజీగా ఉంటూనే, ఓ వైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటుంది.

## హోటల్‌లో మంచు లక్ష్మికి చేదు అనుభవం



టాలీవుడ్ ప్రముఖ నటి ఇప్పుడు పెద్దగా సినిమాల్లో నటించడం లేదు. టీవీ షోలోనూ పెద్దగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఎక్కువగా ముంబైలోనే ఉంటోన్న ఈ ముద్దుగుమ్మ అప్పుడప్పుడు మాత్రమ హైదరాబాద్ కు వస్తోంది. ఈ క్రమంలో తాజాగా చెన్నైకు వెళ్లిన మంచు లక్ష్మికి అక్కడి ఓ హోటల్ లో చేదు అనుభవం ఎదురైంది. ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) లో ఒక వీడియోను షేర్ చేసిన మంచు లక్ష్మి.. అందులో ఇలా చెప్పుకొచ్చింది. ' చెన్నైలోని గ్రీన్ పార్క్ హోటల్ లో ఎదురైన అనుభవంతో నేను పూర్తిగా నిరాశ చెందాను. నేను ప్రపంచం లో ఎన్నో ప్లేస్ లకు వెళ్లాను. ఎక్కడా ఇలాంటి రూల్స్ చూడలేదు. హోటల్ లోకి కనీసం నా కెమెరా మెన్ ను కూడా అనుమతించలేదు. ఇక్కడ కెమెరాలకు హోటల్ రూంలోకి అనుమతించమన్నారు. అయితే కెమెరాలను అనుమతించం అని నాకు ఎక్కడా ప్రకటనలు కూడా కనిపించలేదు. ఇక్కడి మేనేజర్ ప్రవర్తన కూడా దురుసుగా ఉంది. సిబ్బంది ప్రవర్తన సైతం అలాగే ఉంది.ఇలాంటి అనుభవం ఎదురైంది. దీనిపై యాజమాన్యం స్పందించి మళ్లీ ఇలాంటివి జరగకుండా చూడాలి' అని కోరింది మంచు లక్ష్మి. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు.

## నేను తీసిన సినిమాల్లో ఆ రెండే చెత్త సినిమాలు.. డైరెక్టర్ కృష్ణవంశీ



దర్శకుడు కృష్ణవంశీ తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదురైన అనుభవాలను, చిత్రాల వెనుక ఉన్న వాస్తవాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన 20 చిత్రాలలో కొన్నింటిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ముఖ్యంగా, మొగుడు చిత్రంపై ఆయన తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. మొదట్లో ఈ సినిమాపై ఎంతో ఓపెన్‌గా, నమ్మకంతో ఉన్నానని, అయితే తర్వాత అది "భగవంతుడా ఎప్పుడు అయిపోతుందా" అనిపించేలా మారిందని అన్నారు. ఈ చిత్రం అనుకున్న విధంగా రాకపోవడానికి "కొంతమంది మనుషులు, వాళ్ళ మనస్తత్వాలు, వాళ్ళ ఎక్రియేటర్ ఆలోచనలపై 100% ప్రభావం చూపుతాయని, స్టోరీ లైన్, మేకింగ్‌ను కూడా మారుస్తాయని ఆయన చెప్పారు. "ఒకడి మోసం వల్ల ఆ సినిమా ఒప్పుకోవాల్సి వచ్చింది, చేయాల్సి వచ్చింది" అని మొగుడు అనుభవాన్ని వివరించారు.